క్లుప్తంగా

నేడు స్కూల్ విద్యార్థులకు స్విమ్మింగ్ పోటీలు



స్విమ్మింగ్ పూల్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేష్

డోన్ : స్థానిక నెహ్రూ నగర్ నందు గల డాక్టర్ రామసుబ్బయ్య తోటలోని స్విమ్మింగ్ పూల్‌లో ఆదివారం బాలుర స్విమ్మింగ్(ఈత) పోటీలను నిర్వహిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఒక్కో పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొనాల్సి ఉంటుందన్నారు. విజేతలకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందిస్తామన్నారు. చైర్మన్ వెంట కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, సాధిక్, పీఈటి మోహన్‌గౌడ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు సతీష్ ఉన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహార కిట్లు అందజేస్తున్న సూపరిడెంట్ మహ్మద్ హనీఫ్

డోన్ టౌన్: ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ ప్రోగ్రాం కింద క్షయ వ్యాధి గ్రస్తులకు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో శనివారం పౌష్టికాహార కిట్లను ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ మహ్మద్ హనీఫ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికిత్స కొనసాగుతున్నంత కాలం వ్యాధి గ్రస్తులకు నెలకు రూ.500 వారి ఖాతాలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ అరుణకుమార్, కరీముల్లా, ఐసీటీసీ కౌన్సిలర్ షేషన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ జయచంద్ర

కోవెలకుంట్ల: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ జయచంద్ర సూచించారు. శనివారం రాత్రి మండలంలోని గుళ్లదూర్తి గ్రామంలో ప్రజలకు ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వబోమన్నారు. ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం కల్పించే వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల ఎస్‌ఐలు వరప్రసాద్, రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు శాఖపై ఫిర్యాదు

డోన్ టౌన్ : ప్రైవేట్ ఆన్‌లైన్ రుణ యాప్‌ల వత్తిళ్ల మూలంగా అనేక మంది పేదలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వీటిని నివారించాల్సిన పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై గవర్నర్‌కు శనివారం వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ నాగరాజు ఫిర్యాదు చేశారు. స్థానిక హెడ్‌పోస్టాఫీసు ద్వార రిజిస్టర్ పోస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయక పేద ప్రజల అవసరాలను ఆసరా చేసుకొని అప్పులు ఇచ్చి అధిక వడ్డీల వసుళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొద్ది రోజుల క్రితం డోన్‌లో ఓ వ్యక్తి ఈ యాప్ వత్తిళ్లతో ఆత్మహత్య చేసుకోగా ఇటీవల కర్నూల్‌లో ఓ కౌన్సిలర్ ఒత్తిడికి మున్సిపల్ ఉద్యోగి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు.

రేవనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



ఆరోగ్య కేంద్రం సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి ప్రసన్నలక్ష్మి

కోవెలకుంట్ల: మండలంలోని రేవనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శనివారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి ప్రసన్నలక్ష్మి, ఆర్‌బీఎస్‌కే నోడల్ ఆఫీసర్ కాంతారావు తనిఖీ చేశారు. పోలియో వ్యాక్సిన్ నిల్వ చేసేందుకు కావాల్సిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 4వ తేదీన పోలింగ్ బూతుల్లో సున్న నుంచి ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తామన్నారు. 5,6 తేదీల్లో ఇంటింటికీ తిరిగి మిగిలిపోయిన చిన్నారులకు చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు విద్యాసాగర్, మహబూబ్ సుభాని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి హామీని అమలు చేశాం

- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
- డోన్‌ను మోడల్ నియోజకర్గంగా తీర్చిదిద్దాం
- ఆర్థిక మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్‌రెడ్డి



పర్యాటక కేంద్రం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి బుగ్గన

డోన్ రూరల్: ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని, పట్టణాలతోపాటు గ్రామాల్లోనూ మౌలిక వసతులు కల్పించామని ఆర్థిక మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో డోన్‌ను మోడల్ నియోజకర్గంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. మండల పరిధిలోని వెంకటాపురం, అబ్బిరెడ్డి పల్లి చెరువు వద్ద రూ. 3కోట్లతో ఏర్పాటు చేసిన పర్యాటక కేంద్రాన్ని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా కామగానిగుంట్ల గ్రామం నుండి ఆవులదొడ్డి గ్రామం వరకు రూ. 8కోట్లతో నిర్మించిన రోడ్డును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెంగలాంపల్లి, అబ్బిరెడ్డిపల్లి చెరువుల వద్ద బోటింగ్ సౌకర్యాలు పర్యాటకులను ఆకర్షిస్తాయని చెప్పారు. సూర్యోదయ దృశ్యాన్ని చూసేలా రెస్టారెంట్‌లు నిర్మించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామని గుర్తు చేశారు. కొన్నేళ్లుగా అవులదొడ్డి గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యంలేక ఇబ్బందులు పడే వారని, సమస్యను గుర్తించి రూ. 8కోట్లతో ఏర్పాటు చేశామన్నారు. మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తూ సమస్య తీవ్రత మేరకు పట్టణాలతోపాటు గ్రామాల్లోనూ సీసీ రోడ్లు నిర్మించామన్నారు. డోన్ పట్టణాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దామని, గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని చేసి చూపామని చెప్పారు. తాగు, సాగు నీటి సమస్య తీర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, గోరుకల్లు నుంచి త్వరలో స్వచ్ఛమైన నీరు సరఫరా చేస్తామన్నారు. అదేవిధంగా త్వరలోనే చెరువులు నింపి సాగు నీరు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, వెంకటాపురం, ఆవులదొడ్డి, తిమ్మాపురం సర్పంచ్‌లు బోయరాణి, ఉల్చాల మద్దిలేటి, సుంకులమ్మ, ఎంపీటీసీ ఓబులేష్, నాయకులు గట్టు సుంకన్న, చిరంజీవి, బొబ్బల శివరాం రెడ్డి, డోన్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐలు ప్రవీణ్‌కుమార్, అస్రత్‌భాష తదితరులు పాల్గొన్నారు.

వెంగలాంపల్లె చెరువులో బోటు షికారు కేంద్రం ప్రారంభం



బోటు షికారు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

డోన్ : పర్యాటక రంగంలో అగ్రగామిగా డోన్ నియోజకవర్గాన్ని చేయాలన్న లక్ష్యంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ప్యాపిలి మండలం వెంగలాంపల్లె చెరువులో టూరిజం వసతుల అభివృద్ధి కింద రూ.3కోట్లతో చేపట్టిన బోటు షికారు కేంద్రం, రెస్టారెంట్లను శనివారం ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములుతో కలిసి మంత్రి బుగ్గన ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బోరెడ్డి శ్రీరాంరెడ్డి, ఎంపీపీ గోకుల్‌లక్ష్మి, మాజీ జెడ్పీటీసీ దిలీప్ చక్రవర్తి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరెడ్డి, వెంగలాంపల్లె సర్పంచ్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి భూమి పూజ

డోన్ టౌన్ : మండలంలోని వెంకటాపురంలో కొలువైన పురాతన శివాలయం పునర్నిర్మాణానికి శనివారం జెడ్పీ చైర్మన్ ఎర్రపోతుల పాపిరెడ్డి, నెల్లూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కల్లూరు రాజేశ్వరరెడ్డితో కలిసి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భూమి పూజ చేశారు. దేవదాయ, ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో సర్వశ్రేయ నిధి రూ. 1 కోటి, మ్యాచింగ్ కాంట్రిబూషన్ రూ.25 లక్షలతో నూతన దేవాలయం నిర్మాణం చేపట్టనున్నారు. నూతన ఆలయ నిర్మాణం, నమూనా తదితర విషయాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు దివంగత విజయభాస్కర్ రెడ్డి రెండవ కుమార్తె విమల వివాహ ముహూర్తం సందర్భంగా వధువును మంత్రి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్వరరెడ్డి, తహసీల్దార్ మాధవకృష్ణారెడ్డి, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు మధుసూదనరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ధనుంజయరెడ్డి, సత్యనారాయణశెట్టి, రామకృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నాగిశెట్టి, నాగరాజు, గట్టు శివ, రామకృష్ణ, మనోహర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న మంత్రి బుగ్గన

రేపు వలంటీర్లకు సత్కారం

కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని షిర్డీసాయి పంక్షన్ హాల్‌లో సోమవారం సాయంత్రం వలంటీర్లకు సత్కారం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ సాయికృష్ణ శనివారం తెలిపారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు ప్రభుత్వం సేవా వజ్ర,సేవా రత్న,సేవా మిత్ర అవార్డులతో సత్కరిస్తుందన్నారు. ఈకార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబుల రెడ్డి హాజరవుతారని చెప్పారు. మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలోని వలంటీర్లు తప్పక హాజరు కావాలని సూచించారు.

19న యాగంటిలో బహిరంగ వేలాలు

బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటి క్షేత్రంలోని ఉమామహేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మరుగుడ్ల నిర్వహణ, సెల్‌ఫోన్ల, కెమెరాలు, లగేజీ భద్రపరచు లైసెన్స్ హక్కు కోసం ఈ నెల 19న బహి రంగవేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన పాటదారులు నిబంధనల మేరకు డిపాజిట్ చెల్లించి, వేలంలో పాల్గొన్నాల్సి ఉంటుందన్నారు.

విద్యార్థిని అదృశ్యం

బేతంచెర్ల: మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామానికి చెందిన ఓ విద్యార్థి అదృశ్యం అయినట్లు ఫిర్యాదు అందిందని ఏఎస్‌ఐ లింగమయ్య తెలిపారు. గ్రామానికి చెందిన ఇంటర్ చదువుతున్న విద్యార్థిని శుక్రవారం కళాశాలకు వెళ్తున్నాని చెప్పి బేతంచెర్లకు వచ్చింది. అయితే ఇంటికి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఆచూకి తెలియకపోవడంతో తన కుమార్తె అదృశ్యం అయ్యిందని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ శనివారం తెలిపారు.

సిద్ధం సభకు తరలిరండి



కొలిమిగుండ్లలో సిద్ధం సభ స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కొలిమిగుండ్ల: అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న వైఎస్సార్‌సీపీ సిద్ధం బహిరంగ సభకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలిరావాలని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లాయర్ మహేశ్వరరెడ్డి కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డితో కలిసి ఆయన సిద్ధం సభ స్టిక్కర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యే సిద్ధం బహిరంగ సభకు ప్రతి పల్లె నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలని కోరారు. బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో వంద బస్సులతో పాటు పెద్ద సంఖ్యలో కార్లలో రాప్తాడు తరలివెళుతున్నట్లు చెప్పారు. సభకు హాజరయ్యేందుకు వచ్చే కార్యకర్తలు, నాయకులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా మంచినీళ్లు, ఆహారం ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 8:30 గంటలకు కొలిమిగుండ్ల పార్టీ కార్యాలయం నుంచి బస్సులు, కారులు బయలుదేరుతాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, నాగిశెట్టిపల్లె సర్పంచ్ ఈశ్వరయ్య, నాయకులు యర్రగుడి వెంకటేశ్వరరెడ్డి, కంబయ్య, రామసుబ్బారెడ్డి, పులి పెద్దిరెడ్డి, సుబ్బయ్య, నాగిరెడ్డి, జగన్, ఎస్పీ అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన ముస్లిం మైనార్టీ కుటుంబాలు

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని కొండపేట కాలనీవాసులు టీడీపీకి చెందిన 10 ముస్లిం మైనార్టీ కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే స్థానిక స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో కార్పెంటర్లు అన్వర్, సాదక్, ఇమ్రాన్, ఫ్రూట్ మర్చంట్ ఇస్మాయిల్, ఖజూర్ తదితరులకు ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్‌సీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ముస్లింలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేసి ఆర్థికాభివృద్ధికి అండగా నిలిచారని, ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరింత ముందుకెళ్లి రాజకీయ రంగాల్లోనూ ప్రాధాన్యనిచ్చి ప్రోత్సహిస్తున్నారని గుర్తు చేశారు. తనవంతూ ముస్లింలకు అండగా నిలిచానని, అన్నివిధాలుగా వారి అభివృద్ధికి చేయూతనిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముస్లిం షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, ఎంపీటీసీ సభ్యుల్ అబ్దుల్‌తహీర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు అబ్దుల్‌ఫైజ్, సాధిక్, ఆటోనగర్ సయ్యద్ షాషావలి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన రఘునాథ్‌రెడ్డి



మల్కిరెడ్డి, గుండం సూర్య ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన రఘునాథ్‌రెడ్డి

సంజామల: మండల పరిధిలోని గిద్దలూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రఘునాథ్ రెడ్డి శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గిద్దలూరు గ్రామంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్ రెడ్డి సమక్షంలో రఘునాథ్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో గిద్దలూరు వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తుల రామ చంద్ర రెడ్డి, ఆల్వకొండ నాయకులు బాబు తదితరలు పాల్గోన్నారు.

సీఎం వైఎస్ జగన్ ముస్లింల పక్షపాతి

- ముస్లింల అభివృద్ధికి సంపూర్ణ సహకారం
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



రూ.69లక్షలతో నిర్మించిన శ్మశానవాటిక ప్రహరీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : దివంగత రాజశేఖర్‌రెడ్డిలానే ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీల పక్షపాతిగా వారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. దివంగత వైఎస్సార్ ముస్లింకు 4 శాతం రిజర్వేషన్ కల్పించగా సీఎం జగనన్న వారికి రాజకీయ రంగంలోనూ ప్రాధాన్యనిస్తూ అన్నివిధాలుగా ప్రోత్సహిస్తున్నారని గుర్తు చేశారు. శనివారం సాయంత్రం బనగానపల్లెని జీఎంటాకిస్ సమీపంలో ఉన్న హజరత్ మాసుంబాషా సాహెబ్ శ్మశానవాటికు సంబంధించి రూ.69లక్షలతో నిర్మించిన ప్రహరీని ముస్లిం పెద్దలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా ఎమ్మెల్యే కాటసాని పెద్ద కుమారుడు దివంగత కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10లక్షలతో నిర్మించిన మసీద్‌కు అవసరమైన గదులను తన కుమారుడు కాటసాని ఓబుల రెడ్డి, కోడలు కాటసాని మేధాశ్రీరెడ్డి, సోదరులు కాటసాని ప్రసాదరెడ్డి, కాటసాని తిరపాల్‌రెడ్డి, ముస్లిం పెద్దలతో కలిసి ఎమ్మెల్యే కాటసాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగనన్న ముస్లిం ఆర్థికాభివృద్దే లక్ష్యంగా ప్రత్యేకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తమవంతుగా ముస్లిం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తూనే ఉన్నామన్నారు. సొంత నిధులు వెచ్చించి మజీదులకు మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నామని గుర్తు చేశారు. సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యనిస్తూ పాలన సాగిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితోపాటు సోదరులు కాటసాని ప్రసాదరెడ్డి, కాటసాని తిరపాల్‌రెడ్డిని ముస్లిం పెద్దలు గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెండేవాలే సాహెబ్ కుటుంబ సభ్యులు ఆథిల్‌సాహెబ్, హుస్సేనిబాషాఖాద్రి సాహెబ్, ముస్లిం షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, ముస్లిం మైనార్టీ ముఖ్యనాయకులు అత్తార్‌జాహెద్, ఫైజ్, తాహెర్, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, పెద్దన్న, మహబూబ్‌వలి, ఎక్బాల్, సజ్జాద్, ఖానిక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి తదితరుల పాల్గొన్నారు.

షాదీఖానా నిర్మాణంపై... ఏంటా విమర్శలు బీసీ !

ఏళ్లతరబడి ముస్లిం శ్మశానవాటికకు ప్రహరీలేక ముస్లింలు అనేక ఇబ్బందులు పడ్డారని, తాను ఎమ్మెల్యే అయిన వెంటనే రూ.69లక్షలతో ప్రహరీ నిర్మించానని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గుర్తు చేశారు. అలాగే ముస్లిం సోదరులకు షాదీఖానా నిర్మిస్తుంటే, టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ముస్లింలను తాను మోసం చేస్తున్నాడంటూ అసత్యారోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లలో వ్యాపారులు కమ్యునిటీ అవసరం మేరకు లేఅవుట్‌లో ప్రభుత్వానికి కొంత మేర స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని, ఈ స్థలంలో తాను ముస్లిం కమ్యునిటీకి షాదిఖానా నిర్మిస్తుంటే మాజీ ఎమ్మెల్యే బీసీ విమర్శలు చేయడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. ముస్లింలు కమ్యునిటీ కాదా... నీ ఉద్దేశం ఏమిటని నిలదీశారు. గతంలోనూ పట్టణంలో ఇళ్లులేని సుమారు 3,200 మంది పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి తాను చర్యలు తీసుకుంటే... అప్పుడూ అడ్డుపుల్లేస్తివి... పేదలు బాగుపడడం ఇష్టం లేదా అని ధ్వజమెత్తారు. ఎన్నికలకు వస్తుండడంతో ఇప్పుడేమో సొంత డబ్బులతో భూమిని కొనుగోలు చేసి ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తామంటూ మళ్లీ అబద్ధాలకు తెరలేపావు..... ఏంటీ మభ్యపెట్టే మాటలు... టీడీపీ హయాంలో ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్నావు కదా బీసీ జనార్ధన్‌రెడ్డీ... మరి అప్పుడేం చేశావు అని నిలదీశారు. ఇప్పటికైనా ప్రజలను మభ్యపెట్టే మాటలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజా వ్యతిరేకతను తట్టుకోలేవని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని హెచ్చరించారు.

ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్‌ను సన్మానించిన ఈఓ



బుగ్గన నాగభూషణంరెడ్డి, చలంరెడ్డిని సత్కరిస్తున్న ఈఓ రామాంజనేయులు

బేతంచెర్ల: మండల పరిధిలోని వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయ నూతన ఈఓ రామాంజనేయులు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్‌కు ఈఓ పూలమాలల వేసి సత్కరించారు. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ నారాయణ, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

బండ లాగుడు, కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎంపీపీ

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామంలో వెలసిన హజరత్ శ్రీ సయ్యద్ షా అల్లా బకాష్ ఖాద్రి స్వామి ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, గ్రామ నాయకులు యామసాని రామ మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ గుమ్మగాల్ల రాజు, ఎంపీటీసీ శేషస్వామివారి దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఏపీ, తెలంగాణా రాష్ట్రాల స్థాయి పాలపండ్ల వృషభాల బండలాగుడు, కబడ్డీ పోటీలను ఎంపీపీ ప్రారంభించారు. రుద్రవరం మండలం ఎల్లా గౌడు వృషభాలు ప్రథమ, ఓర్వకల్లు మండలం ఉయ్యాల వాడ వృషభాలు ద్వితీయ, క్రిష్ణగిరి మండలం అలంకొండ ముని రంగడు వృషభాలు తృతీయ స్థానాలు కైవసం చేసుకోగా యాజమాన్యాలకు దాతల సహకారంతో రూ. 20 వేలు, రూ10వేలు, రూ. 5 వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో దర్గా ముజావర్ సయ్యద్ హిదాయత్ అలీ, గ్రామస్తులు మోహన్ రెడ్డి, ముల్లా, అంజి, మహబూబ్, నూర్ అహ్మద్, రఫీ, గౌస్ ఫిరా, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ బుగ్గన

మానవ హక్కులను గౌరవించాలి

కొలిమిగుండ్ల: మానవ హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సీఐ గోపీనాథ్‌రెడ్డి సూచించారు. శనివారం కొలిమిగుండ్లలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురష్కరించుకొని విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జాతి, లింగం, రంగు, మతం, భాష అనే తేడా లేకుండా అందరికీ హక్కులు సమానంగా వర్తిస్తాయన్నారు. జీవించే హక్కు నుంచి ఆహారం, విద్య, పని, ఆరోగ్యం స్వేచ్ఛ హక్కులు విలువైన జీవితాన్ని మార్చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయికృష్ణ, ఎంఈఓలు రాజయ్య, అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో వలంటీర్ల పాత్ర కీలకం



వలంటీర్లను అభినందిస్తున్న కాటసాని ఓబుల రెడ్డి, గుండం సూర్య ప్రకాష్ రెడ్డి

సంజామల: పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడంలో వలంటీర్ల పాత్ర కీలకమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబుల రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గిద్దలూరు గ్రామంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఎంపీడీఓ నాగకుమార్ అధ్యక్షతన వలంటీర్లకు వందరం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఓబులరెడ్డి... జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీలు చిన్నబాబు, రాజశేఖర్ రెడ్డి తదదితరులతో కలసి వలంటీర్లను సత్కరించారు.సేవారత్న అవార్డుకు ఎంపికైన సంజామలకు చెందిన వలంటీర్ ఫరీద్, మిక్కినేనిపల్లెకు చెందిన వలంటీర్ హనుమంతయ్య, కమలపురికి చెందిన వలంటీర్ ఆంజనేయులు, కానాలకు చెందిన వలంటీర్ జ్యోతి, లింగందిన్నెకు చెందిన వలంటీర్ పార్వతికి అవార్డులు అందజేసి శాలువాలతో సత్కరించారు. కాటసాని ఓబుల రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసకొచ్చిన వలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. వలంటీర్లు అంకితభావ సేవలను ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందన్నారు. సేవా వజ్రా అవార్డు గ్రహీతలుకు రూ.45 వేలు,సేవారత్నకు ఎంపికైన వారికి రూ.30వేలు.సేవా మిత్రకు ఎంపికైనవారికి రూ.15వేలు అందజేస్తామన్నారు. ప్రజలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలును విస్తృతంగా ప్రచారం చేయాలని వలంటీర్లకు సూచించారు. కార్యక్రమంలోఎఓ విజయకుమార్ రెడ్డి, ఈఓఆర్‌డీ పాపరాయుడు, గిద్దలూరు వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తుల రామ చంద్ర రెడ్డి, ఎగ్గోని సర్పంచ్ అసద్ అల్లీఖాన్, ఆకుమల్ల గౌరిగారి వేంకటేశ్వర్ రెడ్డి, ఆల్వకొండ బాబు, దేశాయ్ రెడ్డి, సత్యమయ్య, నాగిరెడ్డి, దారెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తిక్కస్వామి ఉరుసు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని సాయిబాబ నగర్‌లో వెలసిన తిక్కస్వామి దర్గా ఉరుసు మూడవ రోజు శనివారం కొనసాగియింది. భక్తులు పూలమాలలు, చాదర్లు సమర్పించి ఫాతెహాలు చేపట్టారు. మధ్యాహ్నం, రాత్రి వేళల్లో అన్నప్రసాద వితరణ గావించారు. అల్లాబకాష్ మాట్లాడుతూ ఆది, సోమవారాల్లో ఎద్దుల బల ప్రదర్శన ఉంటుందని చెప్పారు.